ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి

తెలుగు దినపత్రిక

సంపటి : 4	సంచిక :28	హైదరాబాద్	శుక్రవారం	నవంబర్ 27 2026	పేజీలు : 4 వేల : 2/

Published From:Telangana & Andrapradesh,Hyderabad & Vijayawada.Editar:G.Srinivas,epaper.manaprajaprathinidhi,com.

మనప్రజాప్రతినిధి' కథనానికి

నేరేడుచర్ల చౌరస్తాలో ట్రాఫిక్ కష్టాలకు కదలిక!







●మనప్రజాప్రతినిధి' కథనానికి అధికారుల స్పందన..

●రంగంలోకి మున్సిపల్ యంత్రాంగం, పోలీస్ సిబ్బంది



మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల: పట్టణ ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న ట్రాఫిక్ కష్టాలపై 'మన ప్రజా ప్రతినిధి' దినపత్రిక ప్రచురించిన కథనానికి అధికార యంత్రాంగం స్పందించింది. రోజురోజుకూ వాహనాల రద్దీ పెరుగుతూ ప్రమాదాలకు ఆస్కారంగా మారుతున్న నేరేడుచర్ల ప్రధాన చౌరస్తా సమస్యపై అధికారులు దృష్టి సారించారు. సమస్యను ఇక నిర్లక్ష్యం చేయలేమన్నట్లుగా మున్సిపల్ అధికారులు, పోలీస్ సిబ్బంది క్షేత్రస్థాయిలో చర్యలకు దిగారు. పట్టణంలోని ప్రధాన కూడలిలో వాహనాల రాకపోకలు పెరిగిపోవడం, వ్యాపార సముదాయాల వద్ద రహదారులపై వాహనాల నిలుపుదలతో ట్రాఫిక్ చిక్కులు నిత్యకృత్యంగా మారాయి. వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అత్యవసర సమయాల్లోనూ వాహనాలు ముందుకు కదలలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ సమస్యపై ప్రజల గళాన్ని వినిపిస్తూ 'మన ప్రజా ప్రతినిధి' ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. కథనం వెలువడిన అనంతరం సంబంధిత అధికారులు స్పందించి చౌరస్తా పరిసరాల్లో జేసీబీ యంత్రాలతో పనులు చేపట్టారు. రహదారిపై వాహనాల రాకపోకలకు ఆటంకాలు కలగకుండా చర్యలు ప్రారంభించారు. మరోవైపు పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ వాహనాల రద్దీని నియంత్రిస్తున్నారు. కథనంతో కదిలిన యంత్రాంగం.. పరిష్కారం శాశ్వతం కావాలి! అయితే అధికారుల ప్రస్తుత చర్యలు తాత్కాలిక ఉపశమనానికే పరిమితం కాకూడదని పట్టణ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. చౌరస్తా వద్ద ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, అవసరమైన హెచ్చరిక బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని, రహదారులపై అక్రమ వాహనాల నిలుపుదలను నియంత్రించాలని కోరుతున్నారు. ప్రజా సమస్యను వెలుగులోకి తీసుకొస్తే సంబంధిత యంత్రాంగం స్పందించగలదనే విషయాన్ని ఈ పరిణామం మరోసారి చాటిచెప్పింది. అయితే ప్రారంభమైన చర్యలు ఎన్ని రోజులు కొనసాగుతాయి? నేరేడుచర్ల చౌరస్తాకు శాశ్వత పరిష్కారం ఎప్పుడు లభిస్తుంది? అన్నది వేచి చూడాలి.

ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దినపత్రిక

సంపటి : 4	సంచిక :28	హైదరాబాద్	శుక్రవారం	నవంబర్ 27 2026	పేజీలు : 4 వేల : 2/

Published From:Telangana & Andrapradesh,Hyderabad & Vijayawada.Editar:G.Srinivas,epaper.manaprajaprathinidhi,com.

ప్యాకెట్లపై ఎర్రటి హెచ్చరికలు తప్పనిసరి!

- అధిక చక్కెర, కొవ్వు, ఉప్పు ఉన్న ఆహారాలపై ప్రత్యేక గుర్తులు
- వినియోగదారుల ఆరోగ్య రక్షణకు సుప్రీంకోర్టు ఆదేశాలు
- ప్రతి పోషకానికి ప్రత్యేకంగా ఎర్రటి షడ్భుజి గుర్తు
- పాఠశాల స్థాయి నుంచే పోషకాహారంపై అవగాహనకు సూచనలు



న్యూఢిల్లీ, నవంబర్ 26 (మనప్రజాప్రతినిధి): ప్యాకేజ్డ్ ఆహార పదార్థాల వినియోగంలో ప్రజారోగ్యానికి ప్రాధాన్యం కల్పించే దిశగా సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. అధిక మోతాదులో కొవ్వు, చక్కెర, ఉప్పు కలిగిన ఆహార పదార్థాల ప్యాకెట్లపై వినియోగదారులకు వెంటనే కనిపించేలా స్పష్టమైన హెచ్చరికలు ముద్రించాలని కేంద్ర ప్రభుత్వాన్ని, భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ)ను ఆదేశించింది. ఆహార పదార్థాలను కొనుగోలు చేసే సమయంలో వాటిలో ఉండే అనారోగ్యకర పోషకాల గురించి ప్రజలకు ముందుగానే సమాచారం అందించడం ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశం. జస్టిస్ జె.బి. పార్థివాలా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు మార్గదర్శకాలను సూచించింది.కొత్త నిబంధనల ప్రకారం ప్రతి ప్యాకెట్ ముందు భాగంలో ఎర్రటి షడ్భుజి ఆకారంలో హెచ్చరిక గుర్తులను ముద్రించాల్సి ఉంటుంది. అధిక కొవ్వు, అధిక చక్కెర, అధిక ఉప్పు అనే మూడు అంశాలకు కలిపి ఒకే గుర్తును ఉపయోగించకుండా, ఒక్కో పోషకానికి ఒక్కో ప్రత్యేక గుర్తును ఏర్పాటు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. దీనివల్ల ఒక ఆహార పదార్థంలో ఏ పోషకం అధికంగా ఉందో వినియోగదారులు సులభంగా గుర్తించగలుగుతారు. ఈ హెచ్చరికలు ప్యాకెట్ ముందు భాగంలో సుమారు 4 నుంచి 5 శాతం స్థలాన్ని ఆక్రమించేలా ఉండాలని, సాధారణంగా షాపింగ్ చేసే సమయంలోనూ సులభంగా చదవగలిగేంత పెద్ద అక్షరాలతో ముద్రించాలని సూచించింది.'3ఎస్ అండ్ అవర్ హెల్త్ సొసైటీ' అనే సంస్థ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం విచారణ సందర్భంగా

2

ఏసీ రైలు కోచ్‌లో.... దీపం వెలిగించి పూజలు!

- ప్రయాణికుడి చర్యతో భద్రతపై ఆందోళనలు
- పూజ అనంతరం శంఖం ఊదిన వ్యక్తి
- సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన వీడియో
- విచారణకు వివరాలు కోరిన రైల్వే శాఖ



2

శ్రీలంక తమిళులకు 148 కొత్త ఇళ్లు ప్రారంభం

- కృష్ణగిరి శిబిరంలో రూ.8.53 కోట్లతో గృహ నిర్మాణం
- మౌలిక సదుపాయాల కోసం అదనంగా రూ.1.37 కోట్లు
- 19,710 కుటుంబాలకు పెంచిన నెలవారీ ఆర్థిక సాయం
- 56,638 మందికి లబ్ధి చేకూర్చేలా కొత్త విధానం ప్రారంభం



పెట్టుబడుల సదస్సుతో యువతకు ఉపాధి అవకాశాలు

- డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్
- ప్రజాభవన్ వార్‌రూమ్‌లో ఏర్పాట్లపై భట్టి విక్రమార్క సమీక్ష
- పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు మెరుగైన సదుపాయాలు
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచన



2

బండి భగీరథ్‌కు మేడ్చల్ పోక్సో కోర్టు సమన్లు



- వచ్చే ఏడాది జనవరి 28న విచారణకు హాజరుకావాలని ఆదేశం
- మైనర్ బాలికను వేధించాడని తల్లి ఫిర్యాదు
- మే 8న భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు
- మే 16న అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు

మేడ్చల్, నవంబర్ 26 (మనప్రజాప్రతినిధి): పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథ్‌కు మేడ్చల్ పోక్సో కోర్టు సమన్లు జారీ చేసింది. వచ్చే ఏడాది జనవరి 28న కోర్టు ఎదుట విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. మైనర్ బాలికను వేధించారనే ఆరోపణలపై

2

టీడీపీలో చేరిన ఏడు వైఎస్సార్‌సీపీ కుటుంబాలు

- కోటబొమ్మాళి మండలం అక్కయ్యవలసలో రాజకీయ పరిణామం
- నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో పార్టీలోకి ఆహ్వానం
- కొత్తగా చేరిన వారికి పసుపు కండువాలు కప్పిన అచ్చెన్నాయుడు
- గ్రామాభివృద్ధి, పార్టీ బలోపేతానికి కలిసి పనిచేద్దామని పిలుపు



నిమ్మాడ, నవంబర్ 26 (మనప్రజాప్రతినిధి): శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం అక్కయ్యవలస గ్రామానికి చెందిన ఏడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల పట్ల

3

చిన్నకోడూరు మండల భవన నిర్మాణ కార్మిక యూనియన్ తరపున

10,000 ఆర్థిక సాయం...



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నవంబర్ 26 చిన్నకోడూరు.: సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలం చంద్రాపూర్ గ్రామ భవన నిర్మాణ కార్మికుడు మార్కంటి సతీష్ మృతి చెందాడు. భవన నిర్మాణ కార్మిక యూనియన్ తరపున ఆయన తల్లిదండ్రులకు 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. సతీష్ చిన్న వయసుల మరణించడం ఎంతో బాధాకరం .రెక్క ఆడుతే గాని డొక్కాడని పరిస్థితులలో మేము కష్టపడి రెక్కలు ముక్కలు చేసుకొని మా పిల్లలను చదివిస్తే డిగ్రీలు పెద్ద చదువులు చదివితే మా పిల్లలకు ఉద్యోగాలు రావడం లేదు. మేము చేసే కష్టం మా పిల్లలు కూడ కష్టపడుతున్నారు. కనుక మాకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతున్నాము .లేబర్ కార్డు ఇన్సూరెన్స్ లు రెన్యువల్ చేసుకోని కూలీలు లేబర్ కార్డులు చేసుకోవాలని కోరుకుంటున్నాము. లేబర్ కార్డు లేని భవన నిర్మాణ కార్మికులు కొత్త కార్డులు తీసుకోవాలని కోరుతున్నాము. మాకు సిద్దిపేటలో భవన నిర్మాణ కార్మికుల కోసము ఈఎస్ఐ హాస్పిటల్ కట్టివ్వాలి. ప్రత్యేక వైద్యము అందివ్వాలి. ఇల్లు లేని కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరుతున్నాము ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు చేరుకు నారాయణ. ఉపాధ్యక్షులు ఐలయ్య. జె శంకరయ్య. జె రమేష్. డి భూమయ్య. బి లింగం. డి రాజేశం. చంద్రాపూర్ గ్రామ భవన నిర్మాణ కార్మికులు గ్రామాల అధ్యక్షులు చంద్రయ్య. అంబటి కనకయ్య. జి రాజయ్య. నరసయ్య. గంగాధర్. రాజు. అన్ని గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు

ప్యాకెట్లపై ఎర్రటి హెచ్చరికలు తప్పనిసరి!



ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. ఆహార పదార్థాల్లో పోషకాల పరిమాణాన్ని అంచనా వేసే విషయంలోనూ స్పష్టమైన మార్గదర్శకాలను నిర్దేశించింది. కేవలం తయారీ సమయంలో అదనంగా కలిపిన చక్కెర, కొవ్వులనే పరిగణనలోకి తీసుకోకుండా, ఆహార పదార్థంలో సహజంగా ఉన్న వాటితో సహా మొత్తం చక్కెరలు, సంతృప్త కొవ్వుల పరిమాణాన్ని ఆధారంగా చేసుకొని హెచ్చరికల పరిమితులను నిర్ణయించాలని ఎఫ్ఎస్ఎస్ఏఐని ఆదేశించింది. దీనివల్ల ఆహార ఉత్పత్తుల తయారీ సంస్థలు తమ ఉత్పత్తుల్లోని పోషకాల వివరాలను మరింత బాధ్యతాయుతంగా వెల్లడించాల్సి ఉంటుంది.ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలపై హెచ్చరికలు ముద్రించడంతోపాటు చిన్న వయసు నుంచే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించాల్సిన అవసరాన్ని కూడా సుప్రీంకోర్టు ప్రస్తావించింది. పాఠశాల విద్యార్థులకు పోషకాహారం, సమతుల ఆహారం, అధిక చక్కెర, ఉప్పు, కొవ్వు వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించేలా పాఠ్య ప్రణాళికలో మార్పులు తీసుకురావాలని సూచించింది. కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా విద్యార్థులు స్వయంగా పాల్గొనే ప్రాక్టికల్ కార్యక్రమాలను కూడా నిర్వహించాలని ప్రభుత్వానికి తెలిపింది. చిన్నతనం నుంచే ఆహార పదార్థాలపై ఉన్న సమాచారాన్ని చదివి, వాటి పోషక విలువలను అర్థం చేసుకునే అలవాటు ఏర్పడితే భవిష్యత్తులో ఆరోగ్యకరమైన జీవనశైలికి పునాది పడుతుందని ఈ సూచనల ఉద్దేశం.కొత్త నిబంధనల ముసాయిదాను రూపొందించేందుకు సుమారు నాలుగు నెలలు, వాటిని అమలు చేసేందుకు ఆహార పరిశ్రమకు 365 రోజుల సమయం ఇస్తామని ఎఫ్ఎస్ఎస్ఏఐ కోర్టుకు ప్రతిపాదించింది. ఈ గడువు సహేతుకంగా ఉందని పేర్కొన్న ధర్మాసనం, నిర్ణయించిన కాలపరిమితిని కచ్చితంగా పాటించాలని స్పష్టం చేసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ గడువును పొడిగించడానికి వీల్లేదని, నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ మార్పులు అమల్లోకి వస్తే ఆహార ప్యాకెట్లపై పోషక వివరాలను పరిశీలించి కొనుగోలు చేసే అవకాశం వినియోగదారులకు మరింత పెరుగుతుంది. ముఖ్యంగా పిల్లలు, యువతలో పెరుగుతున్న అనారోగ్యకర ఆహారపు అలవాట్లను తగ్గించేందుకు హెచ్చరికల లేబులింగ్, పాఠశాల స్థాయి అవగాహన కార్యక్రమాలు ఎంతవరకు దోహదపడతాయన్నది కీలకంగా మారనుంది.

ఏసీ రైలు కోచ్‌లో.... దీపం వెలిగించి పూజలు!



న్యూఢిల్లీ, నవంబర్ 26 (మనప్రజాప్రతినిధి): రైలులో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి ఏసీ కోచ్‌లోనే దీపం వెలిగించి పూజలు చేయడం వివాదాస్పదంగా మారింది. ప్రయాణ సమయంలో ఇతర ప్రయాణికుల మధ్య దీపం వెలిగించి పూజలు నిర్వహించడమే కాకుండా, పూజ ముగిసిన తర్వాత శంఖం కూడా ఊదినట్లు వైరల్ అవుతున్న వీడియోలో కనిపిస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారంలోకి రావడంతో రైళ్లలో ప్రయాణికుల భద్రతపై చర్చ మొదలైంది. రైలులో ఇలాంటి చర్యలకు అనుమతి ఉందా? అగ్ని ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.వైరల్ అవుతున్న వీడియోలో ఒక ప్రయాణికుడు ఏసీ కోచ్‌లో దీపం వెలిగించి పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కనిపిస్తోంది. సాధారణంగా రైలు ప్రయాణంలో ప్రయాణికులు తమ తమ సీట్లలో కూర్చొని ప్రయాణిస్తుంటారు. అలాంటి సమయంలో బహిరంగంగా నిప్పు వెలిగించడం ఇతర ప్రయాణికులకు ఇబ్బందులు కలిగించడమే కాకుండా ప్రమాదాలకు కారణమయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా ఏసీ కోచ్‌లలో పరిమిత స్థలం, ప్రయాణికుల రద్దీ ఉండటంతో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా తీవ్ర పరిణామాలకు దారితీయవచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో రైల్వే శాఖ స్పందించింది. ఘటన ఎప్పుడు, ఏ రైలులో జరిగిందనే వివరాలు తెలియజేయాలని కోరింది. ఇందుకోసం రైలు నంబర్, ప్రయాణ తేదీ, పీఎన్ఆర్ నంబర్ వంటి వివరాలను అందించాలని సూచించింది. ఈ సమాచారం అందితే ఘటనకు సంబంధించిన ప్రయాణ వివరాలను పరిశీలించి తగిన విచారణ చేపట్టేందుకు వీలుంటుందని తెలిపింది. అయితే ప్రస్తుతం వైరల్ అవుతున్న వీడియో ఆధారంగా మాత్రమే ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు నిర్ధారించలేని పరిస్థితి ఉంది. రైలు ప్రయాణంలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఉంటుందని రైల్వే శాఖ స్పష్టం చేస్తోంది. కోచ్‌లలో దీపాలు, కొవ్వొత్తులు లేదా ఇతర వస్తువులతో బహిరంగంగా నిప్పు వెలిగించడం తోటి ప్రయాణికుల ప్రాణాలకు ముప్పుగా మారవచ్చని హెచ్చరిస్తోంది. రైళ్లలో అగ్నిప్రమాదాలు సంభవిస్తే వేగంగా వ్యాపించే ప్రమాదం ఉండటంతో ప్రయాణికులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచిస్తోంది. వ్యక్తిగత ఆచారాలు, పూజా కార్యక్రమాల పేరుతో ఇతరుల భద్రతకు ఇబ్బంది కలిగించే చర్యలకు పాల్పడకూడదనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి.రైలు ప్రయాణ సమయంలో ఇలాంటి ఘటనలు ఎదురైతే ప్రయాణికులు మౌనంగా ఉండకుండా వెంటనే రైల్వే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు. ఇందుకోసం రైల్వే శాఖకు చెందిన రైల్‌మదద్ సేవను లేదా 139 హెల్ప్‌లైన్ నంబర్‌ను ఉపయోగించుకోవచ్చు. ఘటన జరిగిన కోచ్, రైలు వివరాలను తెలియజేస్తే అధికారులు స్పందించేందుకు అవకాశం ఉంటుంది. ప్రయాణికుల వ్యక్తిగత స్వేచ్ఛతోపాటు తోటి ప్రయాణికుల భద్రత కూడా ముఖ్యమేనని, రైలు ప్రయాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఈ ఘటన మరోసారి చర్చకు తెచ్చింది.

శ్రీలంక తమిళులకు 148 కొత్త ఇళ్లు ప్రారంభం



చెన్నై, నవంబర్ 26 (మనప్రజాప్రతినిధి): శ్రీలంక తమిళుల పునరావాసం, సంక్షేమానికి తమిళనాడు ప్రభుత్వం మరో కీలక చర్య చేపట్టింది. కృష్ణగిరి జిల్లాలోని పంబర్ డ్యామ్ శ్రీలంక తమిళుల పునరావాస శిబిరంలో నిర్మించిన 148 నూతన గృహాలను ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ గురువారం ప్రారంభించారు. సచివాలయంలో జరిగిన కార్యక్రమం ద్వారా ప్రజా, పునరావాస శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ గృహ నిర్మాణాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇళ్ల నిర్మాణానికి రూ.8 కోట్ల 52 లక్షల 85 వేల వ్యయం చేయగా, వాటికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు మరో రూ.1 కోటి 37 లక్షల 10 వేల నిధులు ఖర్చు చేశారు. పునరావాస శిబిరాల్లో నివసిస్తున్న కుటుంబాలకు మెరుగైన నివాస సౌకర్యాలు కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యం. కొత్తగా నిర్మించిన ఇళ్లతో పాటు శిబిరంలో నివసించే కుటుంబాలకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలను కూడా ప్రభుత్వం కల్పించింది. గృహ నిర్మాణంతోపాటు మౌలిక వసతుల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించడం ద్వారా లబ్ధిదారులకు నివాసయోగ్యమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు చేపట్టింది. ప్రజా, పునరావాస శాఖ ఈ పనులను అమలు చేసింది. పునరావాస శిబిరాల్లో దీర్ఘకాలంగా నివసిస్తున్న శ్రీలంక తమిళుల జీవన పరిస్థితులను మెరుగుపరిచే ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగంగా ఈ గృహాలను నిర్మించారు.ఇదే కార్యక్రమంలో శిబిరాల్లో నివసిస్తున్న శ్రీలంక తమిళులకు పెంచిన నెలవారీ నగదు సాయాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పునరావాస శిబిరాల్లో నివసిస్తున్న 19,710 కుటుంబాలకు చెందిన 56,638 మందికి ఈ పెంచిన ఆర్థిక సాయం ద్వారా ప్రయోజనం కలగనుంది. సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా నాలుగు కుటుంబాలకు చెందిన 16 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి స్వయంగా ఆర్థిక సాయాన్ని అందజేసి పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.నెలవారీ ఆర్థిక సాయాన్ని పెంచడం ద్వారా శిబిరాల్లో నివసిస్తున్న కుటుంబాలకు మరింత తోడ్పాటు అందించాలన్నది ప్రభుత్వ ఉద్దేశంగా ఉంది. నిత్యావసరాల కొనుగోలు, కుటుంబ నిర్వహణ వంటి అవసరాలకు ఈ ఆర్థిక సహాయం ఉపయోగపడనుంది. ముఖ్యంగా పెద్ద సంఖ్యలో కుటుంబాలకు ప్రయోజనం చేకూరేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. గృహ వసతి కల్పనతోపాటు నిరంతర ఆర్థిక సహాయం అందించడం ద్వారా పునరావాస శిబిరాల్లోని ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చింది.ఒకే కార్యక్రమంలో 148 గృహాలను ప్రారంభించడంతోపాటు వేలాది కుటుంబాలకు పెంచిన నగదు సాయం పంపిణీని ప్రారంభించడం ప్రాధాన్యం సంతరించుకుంది. కృష్ణగిరి జిల్లా పంబర్ డ్యామ్ శిబిరంలో కొత్త ఇళ్ల నిర్మాణం స్థానిక లబ్ధిదారులకు ఉపయోగపడనుండగా, రాష్ట్రవ్యాప్తంగా 19,710 కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనం అందనుంది. నివాస సదుపాయాలు, మౌలిక వసతులు, నెలవారీ ఆర్థిక తోడ్పాటు వంటి అంశాల ద్వారా శ్రీలంక తమిళుల పునరావాస ప్రక్రియను మరింత బలోపేతం చేసేందుకు తమిళనాడు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

పెట్టుబడుల సదస్సుతో యువతకు ఉపాధి అవకాశాలు





హైదరాబాద్, నవంబర్ 26 (మనప్రజాప్రతినిధి): తెలంగాణలో భారీ పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్2026 ఏర్పాట్లపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో మూడు రోజులపాటు జరగనున్న ఈ అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సుకు సంబంధించిన ఏర్పాట్లను గురువారం ప్రజాభవన్‌లోని వార్‌రూమ్‌లో అధికారులతో కలిసి పరిశీలించారు. సదస్సుకు దేశ, విదేశాల నుంచి హాజరయ్యే పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం, తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతలను వారికి పరిచయం చేయడం వంటి అంశాలపై చర్చించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ముఖ్యమంత్రి సలహాదారులు, మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సదస్సుకు వచ్చే పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు తెలంగాణలో సాదర స్వాగతం పలికేందుకు చేపట్టాల్సిన చర్యలపై భట్టి విక్రమార్క వివరాలు తెలుసుకున్నారు. అతిథులకు మెరుగైన వసతి, రవాణా, ఇతర అవసరమైన సదుపాయాలు కల్పించడంతోపాటు సదస్సు నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.పెట్టుబడుల సాధనను కేవలం రాష్ట్ర ఆర్థిక వృద్ధికి సంబంధించిన అంశంగా మాత్రమే చూడకూడదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాష్ట్రానికి వచ్చే ప్రతి పెట్టుబడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేలా ఉండాలని ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించారు. పరిశ్రమల స్థాపన ద్వారా స్థానికంగా ఉపాధి పెరగడంతోపాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని ఆకాంక్షించారు. పెట్టుబడుల ద్వారా సృష్టించే సంపద, అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, పారిశ్రామిక అభివృద్ధికి అనుకూలమైన పరిస్థితులను సదస్సుకు హాజరయ్యే ప్రతినిధులకు వివరించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సమర్థంగా పరిచయం చేయడంతోపాటు పారిశ్రామికవేత్తలకు అవసరమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని అధికారులకు తెలిపారు. సదస్సులో పాల్గొనే ప్రతినిధులకు రాష్ట్ర పారిశ్రామిక విధానాలు, అభివృద్ధి ప్రణాళికలపై స్పష్టమైన అవగాహన కల్పించేలా సంబంధిత శాఖలు సిద్ధం కావాలని సూచించారు.సదస్సు విజయవంతం కావడానికి అన్ని ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ఏర్పాట్లలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పెట్టుబడుల ఆకర్షణతోపాటు ఉపాధి కల్పన, ప్రజల జీవన ప్రమాణాల పెంపు, అన్ని వర్గాల అభ్యున్నతికి ఈ సదస్సు దోహదపడేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సమగ్ర అభివృద్ధి దిశగా తెలంగాణను ముందుకు తీసుకెళ్లేందుకు ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్2026ను కీలక వేదికగా మలచాలని ప్రభుత్వం భావిస్తోంది.

బండి భగీరథ్‌కు మేజ్చల్ పోక్సో కోర్టు సమన్లు



నమోదైన కేసుకు సంబంధించి న్యాయస్థానం ఈ చర్యలు తీసుకుంది. కేసు విచారణలో భాగంగా నిర్ణీత తేదీన హాజరై న్యాయస్థానం ముందు తన వాదనలు వినిపించాల్సి ఉంటుంది. వివరాల్లోకి వెళ్తే.. 17 ఏళ్ల మైనర్ బాలికను బండి భగీరథ్ వేధించాడని ఆరోపిస్తూ బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన కుమార్తెకు ఎదురైన వేధింపులపై ఆమె ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా మే 8న భగీరథ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.కేసు నమోదు అనంతరం పోలీసులు దర్యాప్తును కొనసాగించారు. ఆరోపణలకు సంబంధించిన వివరాలను సేకరించి తదుపరి చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో మే 16న బండి భగీరథ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. మైనర్ బాలికకు సంబంధించిన ఫిర్యాదు కావడంతో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ కేసుకు సంబంధించి తాజాగా మేజ్చల్ పోక్సో కోర్టు సమన్లు జారీ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. వచ్చే ఏడాది జనవరి 28న విచారణకు హాజరుకావాలని భగీరథ్‌ను న్యాయస్థానం ఆదేశించింది. కేసులో తదుపరి న్యాయపరమైన ప్రక్రియను కొనసాగించేందుకు కోర్టు ఈ తేదీని నిర్ణయించింది. సమన్ల ప్రకారం నిర్ణీత రోజున కోర్టుకు హాజరు కావాల్సి ఉంటుంది.మైనర్ బాలికలపై వేధింపులకు సంబంధించిన ఫిర్యాదుల విషయంలో పోక్సో చట్టం ప్రకారం పోలీసులు, న్యాయస్థానాలు చర్యలు చేపడతాయి. ఈ నేపథ్యంలో బండి భగీరథ్‌కు సమన్లు జారీ కావడంతో కేసు మరోసారి చర్చకు వచ్చింది. జనవరి 28న జరగనున్న విచారణలో తదుపరి పరిణామాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. అయితే కేసులోని ఆరోపణలు ఇంకా న్యాయస్థానంలో నిరూపితం కావాల్సి ఉంది.

టీడీపీలో చేరిన ఏడు వైఎస్సార్‌సీపీ కుటుంబాలు

తరువాయి భాగం



ఆకర్షితులై తాము తెలుగుదేశం పార్టీలో చేరినట్లు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. గురువారం నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కొత్తగా పార్టీలో చేరిన వారికి పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు టీడీపీ కండువాలు ధరించి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గిన్ని ధనుంజయ రెడ్డి, కోళ్ల నీలకంఠ రెడ్డి, గిన్ని ధర్మారెడ్డి, కోళ్ల జనార్దన్ రెడ్డి, గిన్ని జగ్గారావు, గిన్ని ఆమాస్ రెడ్డి తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. వీరందరికీ మంత్రి అచ్చెన్నాయుడు పసుపు కండువాలు కప్పి పార్టీ కండువాతో ఆహ్వానం పలికారు. గ్రామానికి చెందిన ఏడు కుటుంబాలు ఒకేసారి పార్టీలో చేరడం సంతోషాన్ని కలిగించిందని ఆయన పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని అచ్చెన్నాయుడు తన సందేశంలో తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, గ్రామాల పురోగతి కోసం తెలుగుదేశం పార్టీ అనుసరిస్తున్న విధానాలపై నమ్మకంతో కొత్తగా చేరిన వారు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందించడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.పార్టీలో చేరిన నాయకులు, కుటుంబాలకు మంత్రి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అక్కయ్యవలస గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని కోరారు. గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతోపాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పనిచేయాలని సూచించారు. కొత్తగా చేరిన వారిని పార్టీ కార్యకలాపాల్లో భాగస్వాములను చేసుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అక్కయ్యవలస గ్రామ అభివృద్ధి, తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేద్దామని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. గ్రామస్థాయిలో పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం పెంచుతూ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. కోటబొమ్మాళి మండలంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

జై విధాన్ జై సంవిధాన్.. .

రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీకి సిద్దిపేట నుంచి బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక నవంబర్ 26 సిద్దిపేట: హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై నిర్వహించనున్న జై విధాన్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీలో పాల్గొనేందుకు సిద్దిపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ గారి ఆదేశాల మేరకు, ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీకి తరలివెళ్లారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణ, రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొమ్మల యాదగిరి, కలీముద్దీన్ అహ్మద్, గుర్రం అంజిరెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు రషీద్, ఏఎంసి వైస్ చైర్మన్ పవన్,సుకెండర్ రెడ్డి,మైనారటీ టౌన్ ప్రెసిడెంట్ అతిఫ్,మేరుగు రాజు,ఆత్మ కమిటీ డైరెక్టర్ జనార్దన్ రెడ్డి,చోట అజమాత, ఏఎంసి డైరెక్టర్ లు ప్రభాకర్,వినోద్,రవీందర్ రెడ్డి,రంగు అశోక్ గౌడ్,ఇమ్రాన్,రాజేశ్వర్,రిక్కల మహేందర్ రెడ్డిదుర్గయ్య, కనకయ్య,లహరి, పవన్,నాగరాజు,శ్రవణ్ ,లు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నవంబర్ 26 సిద్దిపేట.: రంగదాంపల్లి, తాటికొండ నరసింహారెడ్డి గారి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అయ్యప్ప స్వామి భక్తులు, గురుస్వాములతో ఆధ్యాత్మిక వాతావరణంలో గడిపారు. ఈ మహా పడిపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించిన తాటికొండ నరసింహారెడ్డి గారికి, నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.

దోమ సర్పంచ్ ఆర్థిక సహాయం



దోమ, ప్రజా ప్రతినిధి, (నవంబర్ 26):దోమ గ్రామానికి చెందిన మంగలి రాజు దురదృష్ట వాశత్తు అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న దోమ సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించి మృతుని కుటుంబానికి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుద్యాల మల్లేష్, ఈదుపురం భీమయ్య, రహీమ్, చంద్రారెడ్డి, మంగలి వెంకటేష్, మంగలి మొగుయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన రాజిరెడ్డి



దోమ, ప్రజా ప్రతినిధి, (నవంబర్ 26):దోమ మండల కేంద్రానికి చెందిన మంగలి రాజు అకాల మరణం పొందారు.మరణించిన విషయం తెలుసుకొన్న దోమ గ్రామ మాజీ సర్పంచ్ కే.రాజిరెడ్డి తను అందుబాటులో లేకున్నా అంత క్రియల నిమిత్తం ఐదు వేయిల రూపాయలు స్థానిక నాయకుల ద్వారా కుటుంబ సభ్యులు,సోదరుడు మొగులయ్య ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు డప్పు రమేష్, నాయకులు మంగలి బస్వరాజ్, శివరాజ్, డప్పు అశోక్, వార్డ్ సభ్యులు బోయినీ వెంకటేష్, మంగలి మొగులయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నాం

కోహిర్ ఎస్ఐ.టి నరేష్ పోలీస్ సిబ్బందితో సహా వెంటనే అక్కడ ఉన్న సీసీ కెమెరా ద్వారా చూసి వాళ్ళ కారును గుర్తించి ఫోన్ చేసి వాళ్ళ ఫ్యామిలీ కి పాపని అప్పజెప్పడం జరిగింది



కోహిర్ మండల //(మన ప్రజాప్రతినిధి): హైదరాబాద్ నుండి గుల్బర్గాలోని దర్గాకు వెళ్లి అక్కడ దర్శనం చేసుకున్న తర్వాత వాళ్ళు వచ్చేటపుడు కోహిర్ ఎక్స్ రోడ్డు దాటిన తర్వాత అర్బజ్ ధాబా దగ్గర వారి కాలకృత్యాలు తీర్చుకోవడానికి పిల్లలతో సహా దిగడం జరిగింది అందులో వాళ్ళ చిన్న పాప అయినటువంటి అనబియా బేగం కారు లో కి వెక్కలేదు, అది చూసుకోకుండా వాళ్ళు వెళ్ళిపోవడం జరిగింది, కోహర్.ఎస్ఐ. టి నరేష్ మాట్లాడుతూ వెంటనే అక్కడ ఉన్న సీసీ కెమెరా ద్వారా చూసి వాళ్ళ కారును గుర్తించి ఫోన్ చేసి వాళ్ళ ఫ్యామిలీ కి పాపని అప్పజెప్పడం జరిగింది.కోహర్.ఎస్ఐ. టి నరేష్ మాట్లాడుతూ ఇట్లనే ఫ్యామిలీ వాళ్ళు వెళ్లేటప్పుడు వస్తువులు అండ్ చిన్న పిల్లల్ని మర్చిపోయి వెళ్లడం జరుగుతుంది కావున మనం వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

మనప్రజాప్రతినిధి //బీబీనగర్: ఎంట్రీ ప్రక్రియను పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావుగురువారం బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించిన లబ్ధిదారుల వివరాల నమోదు ప్రక్రియను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్...గ్రామంలో పథకానికి సంబంధించి చేపడుతున్న దరఖాస్తుల స్వీకరణ, లబ్ధిదారుల వివరాల నమోదు, సంబంధిత పత్రాల పరిశీలన తదితర అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. డేటా ఎంట్రీ ప్రక్రియలో ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా పూర్తి సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే కుటుంబ సభ్యులను స్వయంగా కలిసి, వారి వివరాలను అడిగి తెలుసుకోవాలని, ఆధార్ తదితర సంబంధిత ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి వివరాలను నిర్ధారించుకున్న తర్వాతే దరఖాస్తులను నమోదు చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా లబ్ధిదారుల పేర్లు, కుటుంబ సభ్యుల వివరాలు, ఇతర అవసరమైన సమాచారాన్ని జాగ్రత్తగా నమోదు చేయాలని, ఒకసారి నమోదు చేసిన వివరాల్లో తప్పులు లేకుండా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



మనప్రజాప్రతినిధి//యాదాద్రి భువనగిరి జిల్లా: బాలుర కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు.గురువారం భువనగిరి మండలం అనంతారం గ్రామంలోని బాలుర కళాశాలను అదనపు కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్...కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజనం నాణ్యత, రుచి, పరిశుభ్రత, విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో అందించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యాభ్యాసం, భోజన సదుపాయాలు, వసతి సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ, ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. మంచిగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మీడియా మిత్రులు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట నవంబర్ 26:దుబ్బాకలో జరిగిన వివాహ వేడుకల్లో చేగుంట పట్టణానికి చెందిన మీడియా మిత్రుడు ప్రకాష్ వారి అన్న కుమారుడి వివాహానికి పలువురు మీడియా ప్రతినిధులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లొ మీడియా మిత్రులు మొహమ్మద్ ముజామిల్, అన్నం మహేష్, కొండి శ్రీనివాస్, దేవేందర్, మియాపూర్ రాజు తదితరులు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వదించారు.

ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పలకలు పంపిణీ కార్యక్రమం



నేరేడుచర్ల, (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక) : నేరేడుచర్ల రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు చిగుర్ల నరసయ్య స్వర్ణలత మనవరాలు రాపోలు ఆదిత్యకు అక్షరాభ్యాసం గురువారం అవంతిపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రాపోలు శ్రీధర్ శాంతిప్రియ, కూతురు చిరంజీవి ఆదిత్య కు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా నేరేడుచర్ల విద్యానగర్లోని ప్రాథమిక పాఠశాలలో అంగన్వాడి స్కూల్ విద్యార్థులకు పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేసిన చిన్నారి ఆదిత్య పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు చిన్నారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులురాపోలు వెంకటేశం శోభారాణి చిగుర్ల నరసయ్య స్వర్ణలత చిగుర్ల సాయిరాజ్ వీరభద్ర సాయి రుద్ర .సిరికొండ కృష్ణ పోలేబోయిన రేణుక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లా వెంకటేశ్వర్లు అంగన్వాడి టీచర్ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు

ప్రసన్నాంజనేయ స్వామి గుడి స్టోర్ రూమ్ నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,మద్దూరు, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. మద్దూరు మండలం, మర్మాముల గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయ గుడిలో స్టోర్ రూమ్ నిర్మాణం కొరకు ముఖ్య అతిధి గ్రామ సర్పంచ్ సుందరగిరి సత్యనారాయణ గౌడ్,కొబ్బరికాయ కొట్టి,ముగ్గు పోసి,పనులు ప్రారంభించారు.స్టోర్ రూమ్ నిర్మాణ దాత ఊట్ల శ్రీనికేతన్ రెడ్డికి సర్పంచ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల మాజీ వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలత,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆలేటి విష్ణు,ఆలయ పూజారి సుందరగిరి సిద్దయ్య,పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో ఉపాధి పనులు జరగాలి కలెక్టర్ ఆదేశం



మన ప్రజాప్రతినిధి //హుజూర్ నగర్ నవంబర్ 26:సూర్యాపేట జిల్లాలోని అన్ని మండలాలు కరువు ప్రభావిత ప్రాంతాలుగా ఉన్న నేపథ్యంలో ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం హుజూర్‌నగర్ లో అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి కూలీకి రోజుకు కనీసం రూ.300 ఆదాయం వచ్చేలా చూడాలని, మేట్ల ద్వారా ముందస్తు సమాచారం ఇచ్చి కూలీలను పనులకు రప్పించాలని సూచించారు. కాల్వల తవ్వకం, చెరువుల పనులు, మొక్కలు నాటడం వంటి పనులను ఉదయం ప్రారంభించి మధ్యాహ్నం 12 నుంచి ఒంటి గంటలోపు పూర్తి చేయాలన్నారు.వివిధ శాఖల సమన్వయం తో కన్వర్జెన్స్ పనులు, ఐహెచ్‌హెచ్‌ఎల్ కింద మరుగుదొడ్ల నిర్మాణం, పర్యాటక ప్రాంతాలు, ఆలయాల వద్ద తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు అంచనాలకు అనుమతులు తీసుకుంటామని, ప్రతి ఇంటికీ నీరు అందేలా చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట ట్యాంకర్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. వెనుకబడిన గ్రామాలు, మండలాలపై నివేదికలు ఇవ్వాలని డీపీఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ యాదగిరి, ఆర్డీవో శ్రీనివాసులు, ఎంపీడీవో లక్ష్మి, తహసీల్దార్ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కార్యకర్తలందరూ పాటించాలి బీజేపీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్



మన ప్రజాప్రతినిధి/ మనకొండూరు తేదీ 26 నవంబర్ :ఇల్లంతకుంట మండలంలోని వెల్జిపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కొమ్ము హరికృష్ణ ఆధ్వర్యంలో రాజ్యాంగ అవతరణ దినోత్సవం కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శాలను ముందు తీసుకెళ్లాలని కోరారు. రాజ్యాంగ అవతరణ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను మనం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేశెట్టి శ్రీనివాస్, మండల కోశాధికారి పిల్లి గోపాల్, మండల కార్యవర్గ సభ్యులు చిట్యాల శ్రీనివాస్ , భూత్ అధ్యక్షులు బుట్టి మోహన్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తాడూరి రాజయ్య , మాజీ అధ్యక్షులు సంగెం పోచయ్య, సంఘం సంతోష్ , సంగం చంద్రయ్య , సంగం శేఖర్, రూప్ సాయి, డాక్టర్ లక్ష్మీనారాయణ, రాజశేఖర్ రెడ్డి, సుధ గోని పరశురాం తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల బాండ్ల వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించిన పోలీస్ కమిషనర్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేకూర్చే దిశగా ప్రభుత్వం చేపట్టిన బాండ్ల వెరిఫికేషన్ ప్రక్రియ ఖమ్మం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని పోలీస్ శిక్షణ కేంద్రంలో కొనసాగుతున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం సందర్శించారు. వెరిఫికేషన్ కోసం వచ్చే బాధితులకు క్రమబద్ధంగా సేవలు అందించేలా, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ వెరిఫికేషన్ ప్రక్రియను సజావుగా జరిగేలా చూడాలని అన్నారు. బాధితులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శామీనాలు, మంచినీటి సౌకర్యం ఏర్పాట్లను పరిశీలించారు. సిసీఎస్ ఏసీపీ సర్వర్, ఆర్ ఐ నాగుల్ మీరా ఇతర అధికారులు పాల్గొన్నారు.

పోలీస్‌ప్రాసిక్యూషన్ సమన్వయంతో నేరస్థులకు కఠిన శిక్షలు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మంశిక్షలు పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందిస్తూ ప్రశంసా పత్రాలు అందజేత నేర పరిశోధనలో పక్కా ఆధారాలు సేకరించి, బలమైన సాక్ష్యాధారాలను న్యాయస్థానంలో సమర్థవంతంగా సమర్పించడంతో పాటు, పోలీస్ శాఖప్రాసిక్యూషన్ విభాగాల మధ్య సమన్వయంతో నేరం రుజువు చేయడంలో కీలక పాత్ర పోషించిన (ఎస్ హెచ్ వో) దర్యాప్తు పోలీస్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు గురువారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో 2024, 2025, 2026 మూడేళ్ళలో జీవిత ఖైదు, 20 ఏళ్ల, 10 ఏళ్ల జైలు శిక్షలు పడేలా సమర్థవంతమైన దర్యాప్తు, న్యాయపరమైన వాదనలు, సమన్వయ కృషి ఫలితంగా నేరస్థులకు కఠిన కారాగార శిక్షలు విధించేలా చేయడంలో విజయవంతమైన 35 మంది అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేసి సత్కరించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. నేరస్థులకు శిక్షలు పడేలా చేయడంలో దర్యాప్తు నాణ్యత, పటిష్టమైన సాక్ష్యాధారాల సేకరణ, సాక్షుల సమర్థవంతమైన హాజరు, పోలీస్ అధికారులుపబ్లిక్ ప్రాసిక్యూటర్ల మధ్య సమన్వయం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ బాధితులకు న్యాయం జరిగేలా, నేరస్థులకు చట్టప్రకారం శిక్షలు పడేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, సీసిఆర్బి ఏసీపీ నరసింహారావు, డిప్యూటీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్. ఉపేందర్ పాల్గొన్నారు.

సంవిధాన్ రక్షక్ కార్యక్రమంలో పాల్గొన్న చేగుంట కాంగ్రెస్ జిల్లా నాయకులు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట నవంబర్ 26:హైదరాబాద్‌లో ఏఐసీసీ పిలుపు మేరకు నిర్వహించిన సంవిధాన్ రక్షక్ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో చేగుంటకు చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు రజనకు ప్రవీణ్ కుమార్, జిల్లా జనరల్ సెక్రటరీ జుకంటి రాజా గౌడ్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణ, రాజ్యాంగ విలువల కాపాడటం, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం టీపీసీసీ అధ్యక్షులను మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలతో సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

జాతీయ కార్యదర్శి ఎర్ర యాదగిరి...



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట నవంబర్26:భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వాన్ని అందించిందని చేగుంట ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి ఎర్ర యాదగిరి అన్నారు . భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగం అనేది కేవలం చట్టాల పుస్తకం మాత్రమే కాదని, ప్రతి పౌరుడి హక్కులకు రక్షణ కవచమని, సమానత్వానికి ప్రతీకగా, ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించడం అంటే భారత ప్రజాస్వామ్యాన్ని గౌరవించడమేనని అన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సమాన న్యాయం, సమాన అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యత అని తెలిపారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, సమానత్వం, సామాజిక న్యాయం కలిగిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా విద్యార్థులు రాజ్యాంగంలోని హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి ఎర్ర యాదగిరి మాదిగ శివల భాస్కర్ జర్నల్ సింగ్ కుర్ర లక్ష్మణ్ ప్రేమ్ రాజు సింగ్ ఉమేష్ పుర్ర రవి బుర్ర కుమార్ అక్బర్ బీసీ నాయకులు ఆంజనేయులు సోమ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

ఎల్ నినో ముప్పుపై అప్రమత్తం.. నీటి పొదుపే మనకు శ్రీరామరక్ష



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట నవంబర్ 26,:చేగుంట: రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ చిన్న రెడ్డి, తహసీల్దార్ బాల్ లక్ష్మి, అన్నారు, గురువారం చేగుంట మండలంలోని రాంపూర్, గొల్లపల్లి, సోముల తండా గ్రామాల్లో ఎల్‌నినో ప్రభావం, నీటి సంరక్షణపై సర్పంచ్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ఎంపీడీవో చిన్నారెడ్డి, తహసీల్దార్ బాలలక్ష్మి, హౌసింగ్ ఏఈ రియాజుద్దీన్, వ్యవసాయ అధికారి హరిప్రసాద్, మిషన్ భగీరథ ఏఈ దివ్య , వివిధ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్పంచులు, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చిన్నారెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే నీటి సమస్యలు, తాగునీటి కొరతపై ప్రజలకు వివరించారు. నీటిని వృథా చేయకుండా అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని పిలుపునిచ్చారు.అలాగే ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డుల ప్రాధాన్యత, వాటి వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో నీటి సంరక్షణ పనులను ప్రజల భాగస్వామ్యంతో చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, గ్రామాల అభివృద్ధి, నీటి సంరక్షణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్క పాలకుల బాధ్యత... సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధనుంజయ నాయుడు వ్యాఖ్య



నేరేడుచర్ల(మన ప్రజాప్రతినిధి దినపత్రిక) ప్రజల చేత ఎన్నుకోబడిన వారు పాలకులు కాదని వారు ప్రజలకు సేవకులని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు గురువారంనాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం ముందు నిలబడి పార్టీ కార్యకర్తలు అందరూ సామూహికంగా రాజ్యాంగ పీఠికను చదివి రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రతిన బూనిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రజలందరూ సమానమే చెబుతోంది ఆర్టికల్ 19 భారత రాజ్యాంగంలో పాలకులు రూలర్ అనే పదమే లేదని పబ్లిక్ సర్వెంట్, రిప్రజెంటేటివ్ అనే పదాలే ఉన్నాయని అందులో1947 ఆగస్టు 15 తర్వాత ఈ దేశంలో రాజులు పాలకులు పోయారని వచ్చింది ప్రజా సేవకులు మాత్రమేనని ఆయన అన్నారు ఐపీసీ సెక్షన్ 21, ప్రిపరేషన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ 1988 సెక్షన్ 2(ఇ) ప్రకారం వార్డ్ మెంబర్ దగ్గర నుండి ప్రధాన మంత్రి వరకు ప్రతి ఒక్కరు పబ్లిక్ సర్వెంట్లే లేనని ఎమ్మెల్యేలు ఎంపీలు మినిస్టర్లు ప్రైమ్ మినిస్టర్లు మొత్తం పోలీసు వ్యవస్థ అలాగే ప్రభుత్వ అధికారులు అందరూ కూడా ప్రజలకు సేవ చేసే సేవకులని ప్రైమ్ మినిస్టర్ అనగా మినిస్టర్ అంటే సేవకుడు అని ప్రైమ్ అంటే మొదటి సేవకుడు అని అర్థమే తప్ప పాలకుడు అని ఎక్కడా లేదని సేవకుడికి ఉండాల లక్షణం వినయం జవాబుదారితనం ప్రజల్లో ఉండటమేనని కాని నేడు సేవకులు పాలకులుగా మారిపోయారని ఎన్నికల ముందు నేను మీకు సేవ చేయడానికి వచ్చాను అని ఓట్లు పొంది ఆ తర్వాత మీకు తెలియదా నేను మంత్రిని, ఎమ్మెల్యేను అని అహంకారం ప్రదర్శిస్తున్నారని ప్రజలు ప్రశ్నించడం మానేశారని రాజ్యాంగ ప్రకారం,చట్టం ప్రకారం,ధర్మ ప్రకారం వార్డ్ మెంబర్ నుండి ప్రధానమంత్రి వరకు ఎవరు పాలకులు కారని వారంతా ప్రజల జీతంతో బతికే సేవకులు అనే విషయాన్ని మరువరాధని పాలకులు అని భావించుకుంటే అది వారి అహంకారానికి పరాకాష్ట అని ఈ దేశంలో ఒకే ఒక పాలకుడు ఉన్నాడని అదే భారత రాజ్యాగమని మిగిలిన వారంతా దానికి ప్రజలకు సేవకులు లేనని ఇది చెప్పడానికి చాలా మందికి ధైర్యం లేదని కానీ ఇదే సత్యం అని రాజ్యాంగాన్ని మనమందరం పరిరక్షించుకోవాలని రాజ్యాంగాన్ని పునఃప్రక్షాళన చేయాలని మార్చాలని కొందరు కుహన మేధావులు చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు కార్యక్రమములో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐటీయూసీ ప్రాంతీయ సహాయ కార్యదర్శి ముత్యాల భాస్కర్ సిపిఐ సీనియర్ నాయకుడు బెల్లంకొండ గోవిందు గౌడ్ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ బండి శ్రీనివాస్ ఎస్కే జానీ పాషా నాగరాజు, సాయి పాల్గొన్నారు

భారత రాజ్యాంగ దినోత్సవం సంవిధాన దివస్



నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక)పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఘనంగా నిర్వహించారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యాయులు విద్యార్థులు రాజ్యాంగ శిల్పి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేశారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ స్వతంత్ర భారతానికి 1949 నవంబర్ 26 ప్రత్యేకమైనది అనీ,సువిశాల భారతావనికి రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో అందించిన గొప్ప దిశా నిర్దేశి రాజ్యాంగం అని ప్రతి పౌరుడు రాజ్యాంగ ఔనత్యం తెలుసుకొని,రాజ్యాంగ స్ఫూర్తితో దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు విద్యార్థులకు రాజ్యాంగ అంశాలపై వ్యాసరచన ఉపన్యాసం చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు

సత్తుపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మంపెండింగ్ కేసుల త్వరితగతిన పరిష్కారానికి చర్యలు చేపట్టాలి.. దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలు పాటించాలి సత్తుపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.నేర నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

కోవూరి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న... సంగారెడ్డి ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి పులిమామిడి రాజు



సదాశివపేట //(మన ప్రజాప్రతినిధి) :సదాశివపేట పట్టణంలోని శ్రీ బసవ సేవా సదన్ ఫంక్షన్ హాల్‌లో కోవూరి వారి వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బీజేపి మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ కోవూరి సంగమేశ్వర్ సోదరుని కుమార్తె భావన వివాహం రోహిత్‌తో ఘనంగా జరిగింది.ఈ వివాహ వేడుకకు సంగారెడ్డి ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు భావన, రోహిత్‌లను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోవూరి ప్రభు కుమార్, చంద్రశేఖర్, వీరప్ప, మధుశేఖర్, శ్రీనివాస్, వేణు, తోట చంద్రశేఖర్, తాలెల్మ రాము, సోమశంకర్ తదితరులు పాల్గొన్నారు

భారత రాజ్యాంగం మన హక్కులకు రక్షణ, మన ప్రజాస్వామ్యానికి పునాది

బంక చిరంజీవి యాదవ్ చిన్నకోడూరు మండల ఓ బి సి సెల్ అధ్యక్షులు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నవంబర్ 26 చిన్న కోడూరు.:భారత రాజ్యాంగం అనేది కేవలం ఒక పుస్తకం కాదుఉ ప్రతి భారతీయుడి హక్కులకు, స్వేచ్ఛకు, సమానత్వానికి, ఆత్మగౌరవానికి భరోసా ఇచ్చే మహత్తరమైన శాసనం.ఎన్నో చర్చలు, ఆలోచనలు, సుదీర్ఘ కృషి అనంతరం 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. 1950 జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చింది.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు రాజ్యాంగ ముసాయిదా కమిటీకి అధ్యక్షత వహించి రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు.మన రాజ్యాంగం ప్రతి పౌరుడికి అందించే ప్రధాన విలువలు: సామాజిక న్యాయం కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా న్యాయం. స్వేచ్ఛ ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ఆరాధనలో స్వేచ్ఛ. సమానత్వం ప్రతి ఒక్కరికీ సమాన హోదా, సమాన అవకాశాలు. సౌభ్రాతృత్వం వ్యక్తి గౌరవం, దేశ ఐక్యత, సమగ్రతకు ప్రాధాన్యత.రాజ్యాంగం మనకు హక్కులను మాత్రమే కాదు, దేశం పట్ల బాధ్యతలను కూడా గుర్తుచేస్తుంది.రాజ్యాంగాన్ని గౌరవించడం అంటే ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం. రాజ్యాంగ విలువలను ఆచరించడం అంటే సమానత్వం, సామాజిక న్యాయం కలిగిన సమాజ నిర్మాణానికి కృషి చేయడం.రాజ్యాంగ స్ఫూర్తిని మన జీవితాల్లో ఆచరిస్తూ, ప్రతి ఒక్కరికీ గౌరవం, సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణంలో భాగస్వాములమవుదాం.

రాజ్యాంగ విలువలను అలవరచుకోవాలి



మన ప్రజాప్రతినిధి/ మనకొండూరు తేదీ 26 నవంబర్ :భారత రాజ్యాంగం దేశ ప్రజలకు దిక్సూచి వంటిదని, రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజం అన్నారు. గురువారం కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భిన్న మతాలు, భాషలు, సంస్కృతులకు నిలయమైన భారతదేశాన్ని ఐక్యంగా ఉంచడంలో రాజ్యాంగం కీలక పాత్ర పోషిస్తోందన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను అనుభవించడంతోపాటు ప్రాథమిక విధులను నిర్వర్తించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. విద్యార్థులు రాజ్యాంగం పట్ల అవగాహన పెంపొందించుకొని ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందించిన సేవలను కొనియాడారు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను విద్యార్థులు నిత్యజీవితంలో ఆచరించాలన్నారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే యువత బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంవిధాన్ రక్షా మార్చ్‌లో భారీగా పాల్గొన్న మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ శ్రేణులు



ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి ,తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బి.ఎం. సందీప్,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లతో కలిసి మార్చ్‌లో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్.ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు ఈరోజు హైదరాబాద్‌లో నిర్వహించిన సంవిధాన్ రక్షా మార్చ్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నాయి. లిబర్టీ సర్కిల్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి నెక్లెస్ రోడ్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు నిర్వహించిన ఈ భారీ ర్యాలీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీ బి.ఎం. సందీప్, టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ తదితర ప్రముఖులతో కలిసి మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు.తోటకూర వజ్రేష్ యాదవ్ గారి ఆధ్వర్యంలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సంవిధాన్ రక్షా మార్చ్‌కు సంఘీభావం తెలిపారు.రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల కాపాడటం, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ మార్చ్‌లో మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివచ్చి తమ సంఘీభావాన్ని చాటుకున్నాయి.

హుజూర్ నగర్ లో అవకతవకలపై కలెక్టర్ కు బీజేపీ వినతి



మన ప్రజాప్రతినిధి హుజూర్ నగర్ నవంబర్ 26:హుజూర్ నగర్ పట్టణంలో భూ అక్రమ రిజిస్ట్రేషన్లు, దేవాలయ భూముల ఆక్రమణలు, మున్సిపాలిటీ నిధుల దుర్వినియోగం, ట్రాఫిక్ సమస్య, రైస్ మిల్లుల బూడిద సమస్యలపై బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా హరీష్ గౌడ్ మాట్లాడుతూ, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖల్లో జరుగుతున్న అవకతవకల పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే బీజేపీ ప్రజల పక్షాన ఉధృతంగా పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి ఉమామహేశ్వరరావు, బెల్లంకొండ నరేష్, పిడమర్తి చంద్రయ్య, కంటు నాగరాజు, గుండా గోపి, రాళ్లబండి రామారావు, బల్వంత్ సింగ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట,నవంబర్ 26:ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల (కో-ఎడ్యుకేషన్), సిద్దిపేటలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులతో భారత రాజ్యాంగ పీఠికను చదివించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.వ్యాసరచన పోటీల్లో ఎం.ఎల్.టి ప్రథమ సంవత్సరం విద్యార్థిని ఉమాదేవి, సి.ఈ.సి ప్రథమ సంవత్సరం విద్యార్థిని ఎం.డి. రజియా భాను బహుమతులు సాధించారు. వక్తృత్వ పోటీల్లో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎం. ఇందు, ఎం.ఎల్.టి ద్వితీయ సంవత్సరం విద్యార్థిని జి. మనీషా బహుమతులు పొందారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ దేవయ్య మాట్లాడుతూ, భారత రాజ్యాంగ రూపకల్పనకు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టిందని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలోని రాజ్యాంగ పరిషత్ సభ్యుల కృషితో ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాలలో ఒకటిగా భారత రాజ్యాంగం రూపొందిందని తెలిపారు. ప్రతి విద్యార్థి రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు.అనంతరం సీనియర్ అధ్యాపకులు, పరీక్షల నియంత్రణ అధికారి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం కల్పిస్తుందని, రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని పేర్కొన్నారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ దరిపల్లి నగేష్ మాట్లాడుతూ, రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు ప్రతి పౌరుడు తన బాధ్యతలను కూడా గుర్తించాలని, విద్యార్థులు రాజ్యాంగంలోని ప్రజాస్వామ్య, లౌకిక, సమానత్వ విలువలను అలవర్చుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అనంతరం సివిక్స్ అధ్యాపకులు అశోక్ విద్యార్థినీ, విద్యార్థులతో భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి సుధాకర్ రెడ్డి, స్టూడెంట్ కౌన్సిలర్లు కనక చంద్రం, తహసీన్ ఫాతిమా, అధ్యాపకులు రాజ్యలక్ష్మి, రఘురాజ్, గంగాధర్, కౌసర్, సత్యనారాయణ, విజయ భాస్కర్, నరేందర్ రెడ్డి, శ్రీకాంత్, బేతి శ్రీనివాస్, చక్రవర్తి, రాజశేఖర్, వెంకటరమణ, రవి, దాస్, కొమురయ్య, రాజశేఖర్ రెడ్డి, విట్టల్, వెంకటేష్ తదితరులతో పాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శం



మన ప్రజాప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. ప్రపంచ దేశాలకు ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించడం మనందరికీ గర్వకారణమని ఆయన అడుగుజాడలో విద్యార్థులు నడవాలని అందరికీ ఆదర్శంగా జీవించాలని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టి సత్యనారాయణ విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపల్ పోలోజు నరసింహ చారి,అధ్యక్షతన భారత రాజ్యాంగ దినోత్సవ దినోత్సవం పై కార్యక్రమం జరిగింది.కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేద కుటుంబంలో జన్మించినప్పటికీ ప్రపంచం గర్వపడే వ్యక్తిగా ఎదిగాడని గుర్తు చేశారు.కుటుంబ సమస్యలను పక్కకు పెట్టి దేశం కోసము త్యాగం చేశాడని ఆయన త్యాగశీలతను విద్యార్థులకు వివరించారు.నూట ముప్పై మూడు దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారత రాజ్యాంగాన్ని రూపొందించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి దక్కుతుందని ఆయన వివరించారు.చదివే ఆయుధం గా ముందుకు సాగాలని విద్యార్థులకు తెలిపారు.తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుచేసుకొని క్రమశిక్షణతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని యువతకు పిలుపునిచ్చారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగము ఎంతో మంది దళితులకు రిజర్వేషన్లు అందించిందని ఉద్యోగ ఉపాధి అవకాశాలలో అన్ని వర్గాల ప్రజలకు సముచితమైన ప్రాతినిధ్యాన్ని కల్పించడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బాబు మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగము కేంద్ర రాష్ట్ర పరిపాలనకు ఎంతో మార్గదర్శకంగా ఉపయోగ పడుతుందని వివరించారు.కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటాద్రి,జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రాజకుమార్,అధ్యాపకులు అజీమ్,మనోహర్, బాలు,నరసింహులు,సైదులు,నాగరాజు తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ విధులు నిర్వహించాలి...అదనపు కలెక్టర్ బి హరిసింగ్భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్‌లో గురువారం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి హరిసింగ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను, రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను స్మరించుకున్నారు. రాజ్యాంగంలోని న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు.అనంతరం భారత రాజ్యాంగ పీఠికను చదివి వినిపించి, అధికారులు, సిబ్బందితో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగ స్ఫూర్తిని, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ ప్రేమ్ రాజ్, బీసీ సంక్షేమ అధికారి విశాల్ ధార, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఉపేందర్ రావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీలత, సి సెక్షన్ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలు, ఆశయాలకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలి





మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:ఖమ్మం అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేయించిన అదనపు కలెక్టర్ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి పాల్గొని, రాజ్యాంగ పీఠికను చదివి, అధికారులు, సిబ్బందితో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం దేశ ప్రజలందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం కల్పించిందని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు రాజ్యాంగమే పునాది అని, రాజ్యాంగం నిర్దేశించిన విలువలు, ఆశయాలను ప్రతి ఒక్కరూ గౌరవించి, ఆచరించాలని సూచించారు. భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడంతో పాటు పౌరులందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం, ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనలో స్వేచ్ఛ, హోదా, అవకాశాల్లో సమానత్వం కల్పించడమే రాజ్యాంగ పీఠిక ప్రధాన లక్ష్యమని అదనపు కలెక్టర్ అన్నారు.వ్యక్తి గౌరవాన్ని, దేశ ఐక్యతను, సమగ్రతను కాపాడుతూ సౌభ్రాతృత్వ భావనతో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ, రాజ్యాంగ బద్ధంగా పోలీస్ విధులు జిల్లా ఎస్పీ నరసింహ, ఐపీఎస్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు భారత రాజ్యాంగ దినోత్సవం కాన్స్ ట్యూషన్ డే సందర్భంగా సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నరసింహ, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అని, ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం కల్పించే గొప్ప మార్గదర్శకమని పేర్కొన్నారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.భారత రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌తో పాటు అనేకమంది మహనీయులు చేసిన కృషి, త్యాగాలు, దూరదృష్టిని ఈ సందర్భంగా స్మరించుకోవాలని సూచించారు. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశిక సూత్రాలు, రాజ్యాంగ విలువలు ప్రతి ఒక్కరికీ తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.పోలీసు శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవిస్తూ, చట్టాలకు లోబడి, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజల హక్కులను పరిరక్షించడం, శాంతిభద్రతలను కాపాడటం, బాధితులకు న్యాయం అందించడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం పోలీసుల ప్రధాన బాధ్యతలని తెలిపారు. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది రాజ్యాంగ విలువలను తమ విధి నిర్వహణలో ఆచరించాలని పిలుపునిచ్చారు.అనంతరం జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ పోలీసు అధికారులు, సిబ్బందితో భారత రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని, రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత కలిగి ఉంటామని, రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు నిబద్ధతతో సేవలు అందిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం మల్లెపూల శ్రీకాంత్ యాదవ్



ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :ఏఐసిసి పిలుపు మేరకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని అంబేద్కర్ విగ్రహం నుండి ఇందిరా గాంధీ విగ్రహం వరకు నిర్వహించిన సంవిధాన్ రక్షక్ ర్యాలీలో చంద్రపురి కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువలను కాపాడటమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొడుగు వేణు ముదిరాజ్, సినియర్ నాయకులు రజిత గోపాల్, ఉపాధ్యక్షులు గోనె చిట్టి బాబు, ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, జోగి సునీత,ఎస్సీ సెల్ అధ్యక్షులు రాహుల్ కదం, నాయకులు సాయి కృష్ణ (మిట్టు), కాలేశా, రామిరెడ్డి, నర్ర మహేష్ , భాస్కర్ గౌడ్,రాము, నర్సింగ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారి మూడు సంవత్సరాల ప్రజా ప్రస్థానంపై పిఏ ఆలేటి రమేష్ రచించిన పుస్తక ఆవిష్కరణ



ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని, ఎమ్మెల్యేగా ఆయన మూడు సంవత్సరాల ప్రజా ప్రస్థానం, ప్రజాసేవ, నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలతో ఆయనకున్న అనుబంధాన్ని ప్రతిబింబిస్తూ ఆయన వ్యక్తిగత సహాయకుడు పీఏ ఆలేటి రమేష్ రచించిన "ప్రజలే కుటుంబం ప్రజా సేవే ధ్యేయం అభివృద్ధే లక్ష్యం" అనే ప్రత్యేక పుస్తకాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఎమ్మెల్యేగా మూడు సంవత్సరాలుగా ఉప్పల్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం బండారి లక్ష్మారెడ్డి గారు సాగించిన ప్రయాణం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషి, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా ముందుకు సాగిన తీరు వంటి అంశాలను ఈ పుస్తకంలో పొందుపరిచారు.ప్రజా ప్రతినిధిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ప్రజలే తన కుటుంబంగా భావిస్తూ, ప్రజా సేవను తన ధ్యేయంగా, ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధిని తన లక్ష్యంగా భావించి సాగుతున్న బండారి లక్ష్మారెడ్డి గారి మూడు సంవత్సరాల ప్రస్థానాన్ని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ పుస్తకాన్ని రచించినట్లు ఆలేటి రమేష్ తెలిపారు.ఎమ్మెల్యే రాజకీయ ప్రస్థానం మాత్రమే కాకుండా, ప్రజలతో ఆయనకున్న అనుబంధం, ప్రజా సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధత, నియోజకవర్గ అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను అక్షర రూపంలో అందించే ప్రయత్నమే ఈ పుస్తకమని పేర్కొన్నారు.బండారి లక్ష్మారెడ్డి గారి జన్మదిన వేడుకల్లో భాగంగా ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం ప్రత్యేకతను సంతరించుకుంది."ప్రజలే కుటుంబం ప్రజా సేవే ధ్యేయం అభివృద్ధే లక్ష్యం" అనే సందేశంతో సాగిన ఈ పుస్తకం, ఉప్పల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారి మూడు సంవత్సరాల ప్రజా ప్రస్థానానికి అక్షర సాక్ష్యంగా నిలవనుంది.